మీనాన్న!! బుడబుడ బయలు దేరాడు" అని మాపిన్ని విసుక్కొన్నది. నీవు వస్తు అంటూ ఉంటే నాన్న సుశీ పెండ్లి ఎందుకు చేశాడు బామ్మా?" అని మాశాస్త్రి అడిగాడు. ఆవిడ చెప్పుకొచ్చింది......

......మీఅమ్మపోయి అప్పటికి ఆరు నెలలు అయింది. మిమ్మలను చూచి పోదామని ఒక రోజున మీమామయ్య వచ్చాడు. వాడు ఇంట్లోకి వచ్చి బిక్కపోయి నుంచున్నాడు మిమ్మలను చూస్తూ, పాపం వాడి అక్కయ్య లేదాయ నాయినా వచ్చావా అని సంతోష పడటానికి. నచ్చేరావ టంతోనే వాడు మిమ్మలను కౌగలించుకొని, ఎంతోసేపు ఊంహు ఇద్దైనాడు.

తరువాత వాడు మీనాన్నతో ఎదో ఆ విషయం ఈ విషయం మాట్లాడి చివరకు అన్నాడు "బావా! సుశీకి ఈమాసంలో పెండ్లిచేద్దాము" అని. మీనాన్న అన్నాడూ "సుశీకి ఇప్పుడు పదో ఎడేగద తొందరపడి ఎవ రికో ఒకరికి అంట గట్టవలసిన అవసరం ఏమీలేదు. ఏం తొందరరా?" అని.

"అదికాదు బావా! మంచి సంబంధం వచ్చినపుడు మనం చెయ్యకపోతే, ఆతరువాత కావాలంటేమటుకు సం బంధాలు దొరకు తయ్యా!" అన్నాడు మీమామయ్య. "సుశీకి అదృష్టవశాత్తు మంచిసంబంధం దొరికింది, ఎవరో

అమ్మ చెప్పిన పని చేస్తున్నాను. నాకు జబ్బు చెయ్యాను'' అనేది. అట్లా మాట్లాడుతూఉంటే ఏమంటాము. వాడికి నిజంగా చాలాబలువుగానేఉంది. వెధవది అనకూడదనుగాని ఒకరోజున వాడిమీద ఆశలు వదులుకొన్నాను... ఇట్లాఅని సత్యం రాధిగాణ్ణి తనదగ్గరకు లాక్కొని తలపైన చెయ్యి వేసి ముద్దుగా నిమురుతూ ఊరుకొన్నాడు—ఇంత వరకూ ఒక్కమాట అయినా మాట్లాడకుండా వింటూకూర్చున్న పంకజమ్మగారు. మాపిన్నికి దగ్గరగాజరిగి మాఅందరికీ ఇట్లా చెప్పింది.

* * * *

......రాధాయకు జబ్బుగా ఉన్నప్పుడు నేను అక్కడే ఉన్నాను మీకుజ్ఞాపకం ఉందో లేదో. మీవాళ్ళ యింటికి ప్రక్కనే. ఈపిల్లవాడికి బలువుగావుందన్న తరువాత నేనూ అప్పుడప్పుడువచ్చి, రుక్కుకు తోడుగా కూర్చునే దాన్ని. ఏంపిల్లమ్మా రుక్కు!!నలభై అయిదేండ్లువచ్చినై నేనూ పిల్లలు గలదాన్నేగాని అంతప్రేమ నేను ఎక్కడా చూడలేదు. అమ్మా తల్లి అయితేమటుకు అట్లాచేస్తుందా? ఏమోనబ్బా నాకునమ్మకంలేదు. అంతచిన్నపిల్ల అయినా ఎంతో నిబ్బరంతో వుండేది! వాడుఇటునుంచి కాస్త అటు పొర్లితే చాలు. వాడిపైకివంగి, ''నాయినా రాధా ఏంకావాలరా?'' అనేది ఏంతోముద్దుగా, ఆపేక్షగా,—తెల్లవార్లూ అది అట్లా మేలుకొనే వుండేది వాడిని వెయ్యి కళ్ళతోచూస్తూ.

మామయ్య మటుకు మమ్మీలను ఎంతో దయతో చూస్తున్నాడు. రాధాయి బత్తాయి రసం తాగుతూ ఉంటే మామయ్యా నుంచుని ఊరికే తృప్తిగా ఆనందంగా చూస్తాడు. ఆచూపుల్లోనే కనపడుతుంది ఆయన కడుపు లోని ప్రేమ అంతా. నీవు తొందరపడి రావద్దు రైలు కర్చులు దండుగ పెట్టుకొని. రాధాయకు పథ్యం పెట్టటంతోనే ఉత్తరం వ్రాస్తాను. అప్పుడురా! మమ్మీను తీసి కెడుదు గాని"

ఉత్తరం చదవటం పూర్తి అయింది. సుశీ శాస్త్రీ రాధా, విజయా అంతా అన్నారు ఒక్క గొంతుకతో "రాజమ్మ బామ్మ అల్లాగ మాట్లాడుతూ మేము ఉండటం బొత్తుగా ఇష్టం లేనట్టు చెబుతున్నపుడు వెంటనే మమ్మీలిని తీసుకు రాక పోయినావా బందరు? అక్కడ ఎందుకు ఉంచావు నాన్నా మమ్మీల సందరినీ?" అని అడిగారు. నేను చెప్పక తప్పింది కాదు. ఇల్లా చెప్పాను మళ్ళీ.

......నాయినా, రుక్కు దగ్గరనుంచి ఉత్తరం వచ్చిన మర్నాడే మీబామ్మ, శాస్త్రీనీ, సుశీనీ, పాపను వెంటబెట్టు కొని వచ్చేసింది. "ఏమమ్మా, ఇంకా నాలుగు రోజులుండి, అయిదుగురు పిల్లలను తీసుకొని రాకపోయినావా?"అన్నాను.

"ఛీ. ఆ ఉన్నంత నీచకం ఇంకొకటి లేదు. రాజమ్మ మోచేతిక్రింద నీళ్లు తాగినదాకా నాకేం కర్మం! నిన్న ఆవిడే

అన్నది "రుక్కూ, రాధా వెనకనుంచి వస్తారు, మీ • రెండు కమ్మా ఇక్కడ ఉండటం!" అని. ఆతరువాత ఒక్కక్షణం అయినా ఉండటానికి బుద్ధి పుట్టలేదు. వెంటనే బయలు దేరాను." అని మీా బామ్మ చెప్పింది.

ఇక రుక్కూ రాధే అక్కడ ఉండి పోయిందల్లా! వాళ్ళనయినా వెంటనే తీసుకొద్దామని అనుకొన్నాను. మీా బామ్మకూడా, "వెళ్ళరా తొందరగానే వెళ్ళు శుక్రవారం నాడే పథ్యం పెడదామనుకొంటున్నారు. ఒకవేళ కెట్టక పోతే శనివారం నాడు నీవే దగ్గరఉండి, వాడికి శాస్త్రపత్య్రం నాలికకు రాయించి వెంటనే తీసుకొనిరా. అక్కడ పిల్లలను ఉంచటం నాకు ఏమాత్రం ఇష్టం లేదు. అని కూడాచెప్పింది.

సరే వెళ్లుదామని అనుకొన్నాను. ఆరోజు సాయం త్రమే బజారుకు పోయి రెండుజరీచీరలు కొన్నాను. సుశీ పెండ్లిలో అమ్మాయి చీరకట్టుకొంటే చూశాను. అంతకు ముందు ఎప్పుడూ అమ్మాయి పరికిణీలు కట్టుకొని ఓణీలు వేసుకొనేది. అమ్మాయి చీర కట్టుకోంగా చూడటం అదే మొదటిసారి. రుక్కుకు చీర ఎంతో అందంగా ఉంది. మళ్ళీ ముమ్మూర్తులా తల్లిలాగే ఉంది రుక్కు. నీవు ఇహాముందు చీరలేకట్టుకోవే అమ్మాయీ అని అన్నానుకూడా అప్పుడు 'నేనూ అదే అనుకొంటున్నాను నాన్నా. రెండు చీరలుకొని ఇయ్యి' అన్నది. అందుకని అమ్మాయి కట్టుకొంటే చూచి

ఒక్క పువ్వు అయినా మిగల్చకుండా, అన్నిపూలు కోసుకొంటే, అందమైన పూలు పోగొట్టుకొని మల్లికాలత బోసిపోయి, ఎంత దిగాలపడి చూస్తుందో, తాగుదామని ముందు పెట్టుకొన్న పాలను హఠాత్తుగా పిల్లివచ్చి తాగేస్తే పిల్లవాడు ఎంత దిగాలపడి చూస్తాడో అంత దిగాలపడి చూచింది రుక్కుతల్లి మావంక.

అమ్మాయి దొడ్లో చేమంతి మొక్కను ఒకదానిని నాటింది కొన్ని నెలలక్రింద. హేమంతంలో పుష్పించాలిసిన చేమంతి తొందరపడి, పుష్పించే శక్తినంతా వినియోగించి, శరత్తులోనే పుష్పించింది. "ఏమంత తొందర? పుట్టి మునిగి పోయినట్లు అప్పుడే రెక్కలు విప్పుకున్నావు! రుక్కు తల్లి బ్రతికి బట్టగడితే పూలకే తక్కువా?" అంటూ కన్నెర్ర జేసింది దగ్గరలోఉన్న మందార. చేమంతి, క్రింద చూపులు చూస్తూ మ్లాన ముఖంతో. "అయ్యో రుక్కుతల్లి ఇంకేం పూలుపెట్టుకొంటుంది?" హిమాశ్రువు నొక దానిని జారవిడి చింది......అని అంటూ నేను కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాను. వెంటనే మాపిన్ని అందుకుంది.

* * * *

......మూడో వారంలోనే రుక్కు చాలా భయపడ్డదట్రా నేను మొదట్లో దాని దగ్గరకు రాలేదు. ఎందుకంటే సుశీ దగ్గరే ఉండి దాని సంగతి చూచేదాన్ని. సుశీకి పది రోజు

లకే జ్వరం తగ్గిపోయిందిగా! అప్పటి నుండి రుక్కు దగ్గరే ఉంటూ వచ్చాను. ఒకరోజున దాని మొగుడు వచ్చాడు. వాణ్ణి చూచేసరికి రుక్కుముఖం ఇంతైంది. కార్యం కాలేదు. మొగుడితో కాపురం చెయ్య లేదన్న మాటే కానిదానికి మొగుడిపైన ఎంతో ప్రేమ. వాడువచ్చి దిగాలపడి నుంచు న్నాడు. రుక్కు వాణ్ణి తన పక్కలో కూచోమని పిలిచిం దిరా, వాడు కూర్చున్న తరవాత ఊహూ చూచిందిరా వాణ్ణి ఇంతింత కళ్ళతో. వాళ్ళు ఏమైనా మాట్లాడు కొం టారు. నేను ఉంటే సిగ్గు పడతారని వాళ్ళను వదిలి నేను కాస్త బయటికి వెళ్ళాను పనిమీద వెళ్ళినట్లు. అప్పుడు మీనాన్నా, మామయ్యా కూడా అక్కడ లేరు. పాపం వాళ్ళేదో మాట్లాడుకొన్నారు. చివరకు వాడు వెడుతూ ఉంటే రుక్కు వాడిని దీనంగా చూస్తూ నమస్కారం చేసి "బావా, మళ్ళీ నాలుగు రోజులలో రా, స్కూలుకు సెలవు పెట్టి. నాకు ఏమీఘరవాలేదు. జ్వరం తగ్గుతుంది. నీవేమీ దిగులు పడబోకు" అని చెప్పింది.

అంత జ్వరంలోనూకూడా అది ఎంతో తెలివిగా ఉం డేది. ఎప్పుడైనా పిల్లలుదాన్ని చూడటానికి వస్తే వాళ్ళను, పేరు పేరునా పలకరించేడి. రాఘాయ్యను చూచి నవ్వి "నాయినా అప్పుడే తిరుగుతున్నావా? నాతండ్రి! ఎంత జబ్బు పడి బ్రతికావురా!" అని వాడిని దగ్గరకు పిలిచి ముద్దుపెట్టు

బుచ్చుకొని మళ్ళీమత్తుగా పడుకొనేది. ఆఉత్తరం ఏమిటో ఎవరికీ అర్థంకాలేదు. రోజూ ఇదేపఠన. ఎవరి దగ్గరనుంచీ నీకు ఉత్తరం రావాలమ్మా? నీవు ఎవరివద్దనుంచి ఉత్తరం వస్తుందని నిరీక్షిస్తునావు? అంటే మాట్లాడదు. ఉత్తరం రాలేదు అన్నప్పుడుమాత్రం పరివేదనపొంది. ముఖం ఇంత చేసుకొని పడుకొనేది. మధ్యమధ్య ''ఉత్తరంవస్తుంది. రేపు అయినా తప్పక వస్తుంది'' అంటూ ఉండేది. మర్నాడు మళ్ళీ ఉత్తరం రాలేదు అనే వాళ్ళం.

ఎడారిలో నీటికోసం తిరిగి తిరిగి నీరు దొరక్క ఇంక ప్రాణాలు నిలవ్వు అని తెలుసుకొన్న, బాటసారి దిగులుపడి చూచినట్లు చూచింది తల్లి.

దాని బాధ చూడలేక పోయినా నమ్మా. అంటకని నేనే మీనాన్నతో అన్నాను. అబ్బాయీ అది ఉత్తరం అంటున్నది. పోనీ ఎక్కడనుంచి అయినా ఒక ఉత్తరం వస్తే దాని కోరిక తీరి, బాధ తగ్గుతుందేమో! మానసికంగా దానికి కొంత శాంతిని ఇచ్చిన వాళ్ళము అవుతాము. దాని స్నేహితురాండ్రకు ఎవ్వారికైనా వ్రాసి దీనిపేర ఒక ఉత్తరం వచ్చేట్లు చూడు అని.

మీనాన్న బందరులో ఉన్న రుక్కు స్నేహితురాలైన 'జయకు' ఈవిషయమై తెలియ పరచి రుక్కుకు ఒక ఉత్తరం వ్రాయమని కోరారు. ఆపిల్ల ఓఉత్తరం వ్రాసింది.

వీరరాఘవస్వామిగారు వచ్చి అభిషేకాలు చేయిస్తే మంచిదన్నారు. వెంటనే ఇద్దరు సద్బ్రాహ్మణులను పిలిపించి కావలసిన వస్తువులు ఇచ్చి శివాలయానికి పంపాను. రామమూర్తిగారు అన్నారు, రమణమహర్షికి తంతి పంపండి ఆయన దీవనలు పంపుతారు అని. ప్రిపెయిడ్ తంతి పంపాము. హరినాథ బాబును ధ్యానించాము. సాయినీ ప్రార్థించాము నా కుమార్తెను రక్షించమని. కన్న కన్న దేవుళ్లకూ మొక్కులు ముడుపులు కట్టాము.

డాక్టరు దక్షిణామూర్తిగారి దగ్గర నవరత్న చింతామణి ఉందని తెలిసింది. అది దివ్యమైన ఆయుర్వేదౌషధము దానికై పంపించి తెప్పించాము.

ఏంరా, ఇది రుక్కుకు వేయమంటావా? ఇంగ్లీషు మందులకూ దీనికి ఏమీ విరోధం లేదు కదా? అని అడిగాను సత్యాన్ని, వాడు మాట్లాడక తల ఊపాడు ఇష్టాన్ని తెలియ పరుస్తూ. నేనే ఆ మందు దాని నాలుకకు కాస్త రాచాను.

ఆ మందు సాయంత్రం మూడుగంటలకు వాడాము. అందరం మౌనంగా ఉన్నాము ఏమిరా భగవంతుడా అని!

ఒక్క రాజమ్మగారు మటుకు ఆ రోజున కూతురుకు తలంటి పోసుకొని, వంటింటి గుమ్మంలో కూర్చుని, తలదువ్వి పూలు పెడుతున్నది.

అని హృదయం ఇవ్వగల బలాన్ని అంతా వినియోగించి నిశ్చలమైన భక్తితో ప్రార్థించాడు. మొసలి తన అంపపు పళ్ళతో బాధ పెట్టుతూ ఉంటే భగవంతుణ్ణి ప్రార్థించిన గజేంద్రుడు సహితం అంత కంటే తీవ్రమైన భక్తితో ప్రార్థన చేసి ఉండడు.

కాని ప్రభువు నా ప్రార్థనను అంగీకరించ లేదు. పసి పిల్ల ప్రాణానికే ఆశపడ్డాడు. పిల్ల అంత కంతకు జారి పోతున్నది. నేను ఎంత ఏడిస్తే ఏమిలాభం, స్వామి కరుణించక పోయిన తరువాత.

ప్రభువు, దయాసింధువు కాదు. కఠినుడు. పాషాణ హృదయుడు. వజ్రహృదయుడు. నాప్రార్థన లేపీ వినలేదు. దానినే పట్టుకొన్నాడు.

రుక్కుకు నాలుగు గంటలకు మళ్ళీ ఒక్కసారి తెలివి వచ్చింది. హీన స్వరంతో "బావ" అన్నమాట అని అటూ ఇటూ చూచింది. దానికికావలసిన వాళ్ళు తమ్ముళ్ళు, చెల్లెళ్ళు, బాఅమ్మ మామయ్య. అంతా అక్కడ కనపడ్డారు. కాని ఒక్క అల్లుడుమాత్రం కనపడలేదు. తల్లి విచారపడి ఉంటుంది. ఆయనకు టెలిగ్రాం అంతకు పూర్వపు రోజే ఇచ్చాము. ఆయన పల్లెటూరితో ఉండటంవల్ల సరిగ్గా అంద లేదేమో!! ఆయన మాత్రం రాలేదు.

ఇంకో అరగంట గడిచింది. ఇంకేముంది తల్లి కళ్ళు తిప్పేస్తున్నది, భోరుభోరున ఏడ్చాను. ఒక్క గంతులో వంటఇంట్లోకి పరుగెత్తుకెళ్ళి, అమ్మాయి రోజూ పూజించే దేవీవిగ్రహం ముందు నుంచుని "తల్లీ, అమ్మ చేసిన అపరాధం ఏమిటి? నిన్ను భక్తితో పూజించింది. ఏమిలోపం జరిగింది తల్లీ? రుక్కును బ్రతికించు అమ్మా! నీ కృపామృత వృష్టిచే నాబిడ్డను బ్రతికించు. అంబా, జగన్మాతా, తల్లీ, రక్షించు" అని గుండె పగిలేటట్టు అరిచాను. దేవీ విగ్రహంలో దైన్యం గోచరించింది. ఆ జగన్మాత కన్నులలో అశ్రువులు మిణుకు మిణుకు మన్నై. ఆమె ముఖం తిప్పేసుకొంది.

మళ్ళీ అమ్మాయి గదిలోకి పరుగెత్తుకొని వచ్చాను. ఇంతలో రాజమ్మగారు అల్లుడి సాయంతో అమ్మను చాప మీదికి చేసినసాయం అది, తల్లికి ఎక్కిళ్ళు పుట్టినై.

తెల తెల వారుతూ ఉంది. సూర్యుడు ఆ రోజున తొందరగా పరుగెత్తుకొని వచ్చాడు. రుక్కుతల్లిని, ఈ లోకంతో ఉండగానే దగ్గరే ఉండి సాయంత్రం రుక్కును వదలలేక వదలలేక ఏడ్చి ముఖం కందగడ్డ చేసుకొని వెళ్ళిపోయినాడు. బంధువులు అంతా వచ్చారు. మా చెల్లెళ్ళు మా బావలు మిగిలిన వాళ్ళు అంతా వచ్చారు. రుక్కుకు

ఒక్కసారి, ఆఖరుసారి కళ్ళల్లోకి తెలివి వచ్చింది. రుక్కు తల్లి కళ్ళు తిప్పి నాలుగు దిక్కులా చూచింది.

అందరినీ గుర్తించింది. ఆత్మత్యాగంచేసి నందువల్ల కలిగే తృప్తీ ఆనందమూ దాని కళ్ళల్లో ప్రకాశించింది. అందరినీ చూచి అందరివద్దా సెలవు పుచ్చుకొంది చూపుల తోనే.

రాత్రి పది దాటినప్పటినుండి దాని చూపులు మళ్ళీ మారిపోయినై. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు దీర్ఘములు కఠిన ములుఅయినై. నేను అమ్మాయిని ఒడిలోకి తీసుకొన్నాను. దానికి తృప్తికలుగలేదని తోచింది. సత్యం దాని తల తన తొడపై పెట్టుకొని కళ్ళల్లోకి చూశాడు. నేనూ చూస్తునే ఉన్నాను, మామయ్య ముఖంలోకి చూస్తూ కళ్ళల్లో కళ్ళు కలుపుకొని అమ్మాయి నిశ్చింతగా పడుకొన్నది.

నేను తల్లీ ఒక్కసారి నావంక చూడమ్మా, ఒక్క మాట చెప్పవేలమ్మా. తమ్ముళ్లూ, వాళ్లూ, ఏడుస్తున్నారే అమ్మా! ఇది నీకు న్యాయమేనా తల్లీ! అందరిని వదిలి పోతావా అమ్మా! నీకో రెండు జరీచీరలు తెచ్చానే తల్లీ! వాటిని ఏంజేయ మంటావు ?తల్లీ! శాస్త్రీ, సుశీ, రాధా, పాపా అంతా ఏడుస్తూ ఉంటే వెళ్ళిపోతావా అమ్మాయీ? బిడ్డా బామ్మతో ఏదో ఒకమాట చెప్పాలని

